నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 26 జనవరి 2024 పేజీలు 12
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్






## గుంటూరు తూర్పు కోసం ప్రయత్నం.!

తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని లోకేష్‌ను కోరిన రిజ్వానా

గుంటూరు పార్లమెంటు టీడీపీ మహిళా కార్యదర్శిగా పనిచేస్తున్న రిజ్వానా 2

# వెల్‌డన్ డిల్లీ..
## కీప్ ఇట్ అప్



గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి పురస్కారం అందుకున్న కలెక్టర్ డిల్లీరావు

సమష్టి కృషి, బృంద స్ఫూర్తి ఫలితమే ఈ అవార్డు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 2లో...







# అందరూ సమానమే..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం

నూతన సీఐ ఏ.మురళీకృష్ణ

(విజయవాడ క్రైం, మేజర్ న్యూస్)

వివరాలు 2లో..











# శివాలయ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ అరుణ్ ప్రత్యేక సమావేశం



నందిగామ, జనవరి 25, మేజర్ న్యూస్ : శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయం అభివృద్ధిపై డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సి.జి.ఎఫ్. నిధులు రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధిపై ఆలయ పండితులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 4 ఉప ఆలయాల నిర్మాణం – పవలింపు సేవ, అద్దాల మండపం – వంట షెడ్డు– స్ట్రాంగ్ రూమ్ –నందిమండపం – ఆలయ ఆవరణలో ఫ్లోరింగ్– ఆలయానికి రంగులు– వైరింగ్ –జనరేటర్ ఏర్పాటు – రథం షెడ్డు – ఈవో, చైర్మన్ కార్యాలయాల నిర్మాణం – ఆలయానికి సోలార్ విద్యుత్తు ప్రక్రియ పరికరాల ఏర్పాటు కు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆలయ ఈవో గంగాధర్ తీర్మానించారు.గతంలోనే శివాలయంలో రూ.10 లక్షల రూపాయల విలువ గల భారీ ఏసి (ఎయిర్ కండిషనర్)లను సొంత నిధులతో ఎమ్మెల్యే అందించారు. నందిగామ శివాలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఆలయానికి నిధుల మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుకి ఆర్యవైశ్య ప్రముఖులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు వేగవంతంగా తయారు చేయాలని.. ఆలయానికి సంబంధించిన ఏ విషయంలో కూడా రాజీ పడకుండా అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహించాలని భక్తులకు ఇటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డీఈ గోపాలకృష్ణరాజు, ఈఈ దుర్గేష్ కుమార్, ఏయస్ సతీష్, ఏఈ కుమార్, ఈవో గంగాధర్, ఆలయ పండితులు బాల, ప్రసాద్, ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బండి రామకృష్ణ రూ.10 వేలు ఆర్థికసాయం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ సర్కార్ తోటలో ఇటీవల ఆకస్మికంగా గంధం సుబ్బారావు మృతిచెందారు. డివిజన్ ఇంచార్జ్ త్రిపురారి తరుణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.10,000/–లు ఆర్థికచేయూతను అందించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల ఆకస్మిత మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె మెదడు సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులను నియమించాలని కోరారు. మానవసేవే మాధవసేవ అని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటమే మానవ జీవితం పరమార్థమని ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మా వంతు సహకారం అందిస్తున్నామని మానవతావాదులు, స్వచ్ఛంద సంస్థలు చేయుతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, 5వ డివిజన్ ఇంచార్జ్ త్రిపురారి తరుణ్, రాష్ట్ర మత్స్యకార జనసేన నాయకులు మోకా రవి, ఎస్సీ సామాజికవర్గ జనసేన నాయకులు ఉడుముల బుజ్జి, జనసేన పార్టీ నాయకులు ఈవన మణిబాబు, తోటరాజేష్, కొండిశెట్టిహర్ష, నూకల సాయి గణేష్, రామ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 26న ర్యాలీ

నందిగామ, జనవరి 25, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26న విజయవాడ జిల్లా కేంద్రంలో జరుగు ట్రాక్టర్, బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపును అమలు జరపాలని రైతు కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి హామీలు అమలు జరపకుండా మోసగిస్తుందని వ్యవసాయ పారిశ్రామిక రవాణా ఖనిజ సకల సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టుతుందని అందుకు అడ్డంగా ఉన్నా చట్టాలను అడ్డగోలుగా మారుస్తుందని 42 రకాల కార్మిక చట్టాలను 4 ట్రేడ్లుగా మార్పి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని అన్నారు.ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుందని రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ట్రాక్టరు, బైకు ర్యాలీలు నిర్వహించాలని, ఆల్ ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయి అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కేంద్రం విజయవాడలో టిఆర్టీఎస్ రోడ్లో జరుగు ట్రాక్టర్ ర్యాలీలో రైతులు, కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, రైతు సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని సత్కరించిన బీజేపీ నేత

మచిలీపట్నం, మేజర్ న్యూస్ : గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని ఓటర్ డే సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు దుశాలువాతో సత్కరించారు.



## శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



పెదన మేజర్ న్యూస్ : ఓటు అనేది ప్రతి పౌరుడి జాతీయ హక్కు అని అటువంటి ఓటుతో రాష్ట్ర దేశ భవిష్యత్తులను తీర్చిదిద్దుకోవచ్చని శ్రీ వాసవి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు అన్నారు. ఈ మేరకు ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు మాత్రమే కాదు ఓ బాధ్యత,దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే సరైన ప్రజాస్వామ్యాన్ని సంపాదించుకోవచ్చు అన్నారు. ఓటు వేయడం అనేది మన ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25 న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటూ ప్రతి 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటరుగా చేరి తమ హక్కును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోసపాటి బాబా, కళాశాల ప్రిన్సిపల్ బిఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## అవనిగడ్డ కాంగ్రెస్ టిక్కెట్‌కు అందె ధరఖాస్తు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి ఎం.ఎల్.ఎ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి నేతలకు ధరఖాస్తు చేసుకున్నారు. బుధవారం విజయవాడ ఆంధ్రా రత్న భవనంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ఏపి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాణిక్యఠాగూర్ కెవిపి రామచంద్రరావులకు ధరఖాస్తును అందచేసినట్లు శ్రీరామమూర్తి గురువారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా అందె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పూర్వ వైభవం తీసుకువచ్చి నియోజకవర్గ ఎం.ఎల్.ఎ గా పోటీ చేయబోతున్న అందెను ఆశీర్వదించాలని కోరారు.



## జాతీయ ఓటర్ల దినోత్సవం

నందిగామ, జనవరి 25, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి పి సాయిబాబు అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ జాతీయ ఓటర్ల దినోత్సవ గురించి తెలియపరిచారు. తదుపరి ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేపించియున్నారు. నియోజకవర్గ పరిధిలో గల సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం ఫిట్జీ ఫార్చ్యూనేట్ 40

విజయవాడ మేజర్ న్యూస్ : ఈ నెల 28, ఫిబ్రవరి 4 తేదీల్లో ఫిట్జీ ఫార్చ్యూనేట్ 40 ఎంపిక పరీక్షను దేశమంతటా నిర్వహించనున్నారు. ఎంపిక చేయబడిన విద్యార్థులకు దేశంలోని ఐఐటీలు, ఇతర ప్రతిష్టాత్మకమైన ఇంజినీరింగ్ కళాశాలలకు సిద్ధం కావడానికి 100 శాతం స్కాలర్‌షిప్, ఉచిత హాస్టల్ సౌకర్యం అందించబడుతుంది. ఫార్చ్యూనేట్ 40 త్వరలో 9, 11 తరగతుల్లోకి ప్రవేశించబోయే విద్యార్థులు, మరీ ముఖ్యంగా వారి తల్లిదండ్రులు నెలకు రూ.10 వేల కంటే తక్కువ సంపాదిస్తున్న వారైతే, ఆ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఉచిత విద్య, ఉచిత హాస్టల్ అందించడం ద్వారా ఫిట్జీ ఈ ప్రతిభావంతులైన విద్యార్థులకు వారి కలల లక్ష్యాన్ని సాధించడానికి మద్దతు ఇస్తుందని ఫిట్జీ ద్వారకా సెంటర్ మేనేజింగ్ పార్టనర్, హెడ్ వినోద్ కుమార్ అగర్వాల్ పేర్కొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



కృత్తివెన్ను జనవరి 25 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పల్లిపాలెం – లోసరి గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గురువారం ఎస్సై గణేష్ కుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి వద్ద అక్రమంగా 40 మద్యం సీసాలను గుర్తించినట్లు తెలిపారు. ఆ మద్యం సీసాలను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం లేదా మత్తుపదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఎవరైనా అధిక మొత్తంలో నగదును తీసుకువెళ్లాలంటే సరైన పత్రాలు చూపించాలని లేదంటే నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## జనసేన నాయకులు దాసరికి ఘన సన్మానం



పెదన మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర ఎన్నికల కో కన్వీనర్, నియోజవర్గ జనసేన నాయకులు దాసరి సత్యనారాయణ ను పెనమలూరు నియోజవర్గంలో తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆయనను రాష్ట్ర ఎన్నికల కోకన్వీనర్ హోదాలో ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జనసేన టిడిపి పొత్తులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తెలిపారు జనసేన పార్టీ తనకు ఇంత గుర్తింపును ఇచ్చినందుకు పార్టీకి విధేయుడుగా కట్టుబడి పనిచేసి అధికారంలోకి వచ్చేవరకు కృషి చేస్తానని తెలిపారు. సత్యనారాయణ పెదన నియోజవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో రాష్ట్రంలో ఇంత గుర్తింపురావడం ఆనందదాయకంగా ఉందని ఆయన అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గొల్లగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం

**కృత్తివెన్ను జనవరి 25 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొమల్లపూడి పంచాయతీ గొల్లగూడెం గ్రామానికి ఎన్నో ఏళ్లుగా బస్సు సౌకర్యం లేదు. గ్రామస్తులు ఎన్నోసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఉపయోగం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఇటీవల కృత్తివెన్ను మండలానికి సంబంధించిన వైసీపీ నాయకుడు పిన్నింటి మహేష్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ కావడంతో గ్రామస్తులు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన పిన్నింటి మహేష్ గురువారం మచిలీపట్నం డిపో నుంచి కొమాళ్ళపూడి మీదుగా పాటిమీద గ్రామం వరకు వస్తున్న బస్సును గొల్లగూడెం గ్రామం వరకు పొడిగించేలా కృషి చేశారు. దీంతో గ్రామస్తులు చైర్మన్ మహేష్‌కు, స్థానిక ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాంబాబు, గడ్డం కామేశ్వరి తదితరులు తెలిపారు.

## కంచెల గ్రామ పార్టీ సమావేశం



**నందిగామ, జనవరి 25, మేజర్ న్యూస్ :** మండలంలోని కంచెలగ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రసిడెంట్ వీరంకి వీరాస్వామిన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ నీ ముందుకు తీసుకు వెళ్లాలని అందరూ సమిష్టిగా అందరూ కలిసి కంచెల గ్రామంలో మెజార్టీ తీసుకురావాలని మిత్రపక్షమైనా జనసేన పార్టీ కలిసి పనిచేయాలని వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కంచెల గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 25, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం, ఇందుపల్లి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు ముఖ్య అతిధిగా గ్రామ స్థాయిలో జాతీయ ఓటర్లు దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లడుతూ ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు. ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు మాత్రమే కాదు ఓ బాధ్యత. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే సరైన ప్రజాస్వామ్యాన్ని సంపాదించుకోగలం. ఓటు వేయడం అనేది మన పౌర బాధ్యత. దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25 న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటరుగా చేరి తమ హక్కును పొందాలి. గ్రామంలో వృద్ధులను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి అనంతరం యువతి యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇందుపల్లి గ్రామ సర్పంచ్ బి.వెంకట లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బి.కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పెద్ద ఎత్తున యువతి యువకులు పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్షిప్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని నవ్యశ్రీ




**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** గత ఏడాది నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో గొట్టుముక్కల గ్రామానికి చెందిన చింతల నమ్మి శ్రీ ఉత్తీర్ణత సాధించింది. గ్రామం నుండి 14 మంది విద్యార్థులు హాజరు కాగా నవ్య శ్రీ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్ వి రంగారావు తెలిపారు. దీనిని పురస్కరించుకొని విద్యార్థినికి ప్రధానోపాధ్యాయులు 500 నగదు బహుమతి అందజేశారు. నవ్యశ్రీని ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు అభినందించారు.

# దూలాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నూతన వస్త్రాలు





**నందిగామ, జనవరి 25, మేజర్ న్యూస్ :** మండలంలోని మునగచర్ల శివారు దూలాస్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనాధ పిల్లలకు, వితంతువులకు, నిరుపేదలకు దూలాస్ ట్రస్ట్ వితరణతో అందజేసిన నూతన వస్త్రాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారికి సహాయపడుతూ.. పేదలకు అండగా నిలుస్తూ దూలాస్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ట్రస్ట్ సేవలు పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దూలాస్ ట్రస్ట్ నిర్వాహకులు పగిడిపల్లి దేవసహాయం, మణీ ఆనంద్‌లను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎగిరే జాతీయ జెండా భారతీయుడు గుండె చప్పుడు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాలలో ఎగురుతున్న భారతదేశ జాతీయ జెండా భారతీయుల గుండె చప్పుడు అని ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవించాలని, భారత రాజ్యాంగాన్ని అనుసరించాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. గురువారం మచిలీపట్నం క్యాంప్ బెల్ పేటలో సముద్రతీరంలోని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయ దంపతులు ఏ విధమైన ప్రతిఫలము తీసుకోకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. సేవా భారతి సహకారంతో విద్యార్థులకు ఉపాధ్యాయురాలు చిప్పల ఝాన్సీ రాణి, ఆమె భర్త చిప్పల జయరామ్ 2017 నుండి మత్స్యకారి కుటుంబాలు చెందిన పిల్లలకు ఉచిత విద్యాతో పాటు ఆటపాటల్లో నైతిక విలువలు వ్యాయామం యోగ తదితరవిషయాలను బోధిస్తూ వారిని నైతిక విలువలు తో కూడిన దేశ పౌరులు గాఏర్పాటు చేయటం మంచి పరిణామం అని అన్నారు. ప్రతి ఒక్కరూ భారతదేశ గొప్పదనంని కాపాడుకుంటూ ఉండాలని బాలాజీ అన్నారు. కృష్ణాజిల్లా వాసి పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా దేశానికి గర్వకారణం అని కృష్ణా జిల్లా వాసులకు అది గుర్తింపు తీసుకొచ్చిందని బాలాజీ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని బాలాజీ అన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ జనవరి 26న చేసుకునే 75వ రిపబ్లిక్ డే పండుగ జాతీయ పండుగని బాలాజీ అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు కాపువరపు చంద్రశేఖర్, సమ్మెట సురేషు తెలియజేశారు. పేద విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున బాలాజీ ఉపాధ్యాయ దంపతులను సన్మానించి రామకృష్ణ పరమహంస పుస్తకాలను అందజేశారు.



### పథకాలు సక్రమంగా అందాలంటే

# జనసేన, టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం రావాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్యారింటీ కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆద్వర్యంలో నిర్వహించి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌లు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను గురువారం ఇంటింటికి ప్రచారం చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ, ఇంటింటికి మంచినీరు, యువగళం నిధి, మహాశక్తి పథకాలు, బిసి రక్షణ చట్టం గురించి వివరిస్తూ చంద్రబాబు పేదల కోసం పేదల కడుపు నింపడం కోసమే తెచ్చిన అన్నా క్యాంటీన్‌లు పండులకు కానుకలు, పెళ్ళికానుకలు వంటి పథకాలు అమలు చేశారని, అలాంటి పథకాలను రద్దుచేసిన జగన్‌రెడ్డి పేదల మనిషా అని ప్రశ్నించారు. పేదవాడు బాగుండాలన్నా, కడుపునిండా అన్నంతినాలన్నా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఆద్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోనికి రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొరుగు రాష్ట్రాలు ఏపిలోని అభివృద్ధి పాలన, వినాశనం గురించి హేళన చేస్తుంటే జగన్ రెడ్డికి సిగ్గుగా అనిపించడం లేదా అన్నారు. ఆర్.టి.సి చార్జీలు, విద్యుత్ చార్జీలు పెంచి పేదలను దోచుకుంటున్న జగన్ ఇంకా పేదల మనిషి అని చెప్పుకునే అర్హత ఎన్నడ ఉంది అన్నారు. జగన్ రెడ్డిని గద్దె దించి రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్.సి సెల్ జిల్లా నాయకులు మాచవరపు ఆదినారాయణ, మత్తి శ్రీనివాసరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఘంటశాల రాజమోహన్‌రావు, మండలి రాంమోహన్‌రావు, అడపా శ్రీను, యాసం లంకమ్మ, విశ్వనాధపల్లి పాప, బడె సుబ్బారావు, గరికిపాటి హరి, బర్మాశ్రీను, కొండవీటి పాండు రంగారావు, గుగ్గిళం శ్యామ్ కుమార్, చెన్ను బాబురావు, రేపల్లె అంకినీడులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సీనియర్‌లను సన్మానించడం మన సాంప్రదాయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ ఓటర్లను సన్మానించుకోవడం మన భాద్యత అని పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయితీ కార్యాలయ ఆవరణలో పంచాయితీ పాలక వర్గ సీనియర్ సభ్యులైన షేక్ ఖాసీం సాహెబ్‌ను దుసాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని 2011లో మొట్టమొదటి సారి నిర్వహించడం జరిగిందని 14 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పాలవ వర్గ సభ్యులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటిలో "భవిష్యత్ భవన నిర్మాణం మరియు రూపకల్పన" పై సదస్సు




పెదకాకాని మేజర్ న్యూస్ : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్కు చెందిన నిర్మాణభ్రష్ట విద్యార్థి విభాగం అధ్వర్యంలో భవిష్యత్ భవన నిర్మాణం మరియు రూపక ల్పన" బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ 'అంశంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా ఆస్ట్రేలియాకు చెందిన ఏ.సి. ఈ బి.ఐ.ఎమ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, డైరెక్టర్ డాఎం సుధీర్ నాథ్ బుడ్డీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ నాథ్ మాట్లా డుతూ భవనం మరియు నిర్మాణాలలో మెరుగైన ఫలితాలు రాబట్టడానికి నిర్మాణ సమయంలో వ్యర్థాలను తగ్గించి భవనాల నాణ్యతా మరియు సామర్థ్యాల పెరుగుదలకు బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీమ్) సాంకేతికత దోహదపడు తుందని వివరించారు. బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ సాంకేతికత ద్వారా నిర్మాణ సమ యంలో కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించ వచ్చని, డిజైన్ దశలో విద్యుత్ మరియు నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ డాఎం వై. మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ ఆడ్మిన్ డాఎం ఎన్. కుమారస్వామి, డీన్ అఫ్ అకడమిక్ డా? కె. గిరిబాబు, సివిల్ విభాగాధిపతి డా? టి. శ్రీధర్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమరావతి ఉద్యమం అజరామరం...1500 చేరుకున్న రైతుల పోరాటం



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు చేస్తున్న పోరాటం అజరామమని అఖిలపక్ష నేతలు వెల్లడించారు వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన తర్వాత రాజధానికి భూములు ఇచ్చిన 29 గ్రామా లకు చెందిన రైతులు ఉద్యమ బాట పట్టారు నేటికీ 1500 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తుళ్లూరు మండలం వెంకట పాలెం మందడం గ్రామాలలో అఖిలపక్షం నేతలతో బహిరంగ సభలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి అఖిలపక్ష నేతలు తెలుగుదేశం పార్టీ నుండి తెనాలి శ్రావణ్ కుమార్ దేవినేని ఉమా కూచిపూడి విజయమ్మ కోలికిపూడి శ్రీనివాసరావు రాయపాటి శైలజ కమ్మెల శ్రీధర్ సిపిఐ ముప్పాళ్ళ గద్దె అను రాధ నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుండి చిలకా విజయ్ కుమార్ తదితర ఉద్యమకారులు అఖిలపక్ష పార్టీలకు చెందిన దళిత జేఏసీ నేతలు అమరావతి ఉద్యమ జేఏసీ నేతలు పాల్గొన్నారు తొలుత అమరావతి ఉద్యమం కోసం అసువులు బాసిన రైతాంగానికి నివాళులర్పించారు అదేవిధంగా అమరావతి ఉద్యమంలో కీలక భూమిక పోషించిన రైతు జేఏసీ అమరావతి దళిత జేఏసీ నేత గద్దం మార్టిన్ అకాల మరణం చెందటంతో సభ ఆయ నకు నివాళులర్పించింది అమరావతి ఉద్యమంలో మహిళల ఉద్యమ పోరు త్యాగాన్ని అమరావతి కోసం వాళ్ళు చేస్తున్న నిరంతర కఠోర శ్రమను అఖిలపక్ష నేతలు జేఏసీ నేతలు స్తుతించారు ఎంతో ఆంకుటిత దీక్షతో క్రమశిక్షణతో పోలీసుల వేధింపులు గురిచేసిన మొక్కవో నీ ధైర్యంతో ఉద్య మం బాట పట్టిన అమరావతి రైతులకు ధన్యవా దాలు తెలిపారు రాజధాని రాష్ట్రం కోసం ఈ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు ఎంతోమంది ఈ ఉద్యమంలో అమరులయ్యారని వారికి అమరావతి రైతులు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు మూడు రాజధానులు ప్రకటన సమయంలో అప్పటి స్పీకర్ గా ఉన్న షరీఫ్ కు రాజధాని రైతులు సన్మానం చేశారురాజ్యాంగబద్ధమైనటువంటి పద వులు ఉండి అధికారపక్ష బెదిరింపులకు బెదరకుం డా రైతుల పక్షాన న్యాయం పక్షాన నిలబడి ఉన్నా షరీఫ్ కు అమరావతి రైతులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అదే దృక్పథంతోనే ఆయనకు చిరు సన్మానాన్ని చేస్తున్నట్లు అమరావతి జేఏసీ నేతలు వెల్లడించారు. అమరావతి ఉద్యమం లో ఎన్నో ఒడిదుడుకులు ఆర్థిక ఇబ్బందులు ఉన్న అదరక బెదరక అమరావతి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న రైతాంగానికి జేఏసీ నేతలకు తప్పకుండా శుభ ఫలితాలు వస్తాయని రానున్న కాలంలో అమరావతి రైతులు కల ఆకాంక్ష కోరిక నెరవేరుతుందని తెలిపారు అదే విధంగా ఎంతో సమయం లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు అమరావతి సిద్ధంగా ఉన్నారని మహిళా రైతుల పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నేతలు పువ్వాడ సుధాకర్ రావు గౌరనేని స్వరాజ్యరావు ఆకుల ఉమామహేశ్వరరావు చిలకా బసవయ్య పులి చిన్న బండ్లమూడి ప్రియాంక మైనేని గిరిజ పోలు దుర్గ బెల్లంకొండ నరసింహారావు కంచర్ల గాంధీ తదితర ఉద్యమకారులు ప్రముఖ విప్లవకారుడు నైపద్య గాయకుడు రమణ అమరావతి ఉద్యమంపై గీతాలాపనచేశారు అదేవిధంగా ప్రాస మణి యొక్క ప్రసంగం రైతులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ప్రధానంగా అమరావతి రైతులు చేస్తున్న త్యాగాలు పోరాటాలు మరువలేనివని తప్పకుండా అమరావతి యొక్క ప్రాసిస్త్యం గురించి వివరిస్తూ అమరావతి అజరామమై వెలుగొం దుతుందని ఆ సమయం ఎంతోకాలం లేదని వక్తలు ప్రసంగించారు



# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి... తెలుగు యువత అధ్యక్షులు ముప్వా వెంకటకృష్ణ

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజ కవర్గం, చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయు డురా... కదలిరా.. విజయవంతం చేయాలని పొన్నూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ముప్వ వెంకటకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఈనెల 26న పొన్నూరు మండల, పట్టణ తెలుగు యువత మరియు జనసైనికులు పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామం నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఉదయం 7.30 ని. వెల్లూరు గ్రామంలో బైక్ ర్యాలీ కార్యక్రమముప్రారంభంకానున్నదని ఆయన తెలిపారు. కావున తెలుగు యువత మరియు జన సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

# రోడ్డు భద్రతా పై అవగాహన ర్యాలీ



మంగళగిరి మేజర్ న్యూస్: 35 వ జాతీయ రహదారి భద్రతామాసోత్సవాలు( జనవరి 20- ఫిబ్రవరి 19, 2024) భాగంగా గురువారం మంగళగిరి పట్టణంలో రవాణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రమాద నివారణా చర్యలగురించి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కోసం రవాణశాఖ అధికారులు, కాలేజి విధ్యార్థులు, వాహనడ్రైవర్లతో పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్ నుండి కొత్తబస్టాండ్ వరకు ర్యాలి నిర్వహించారు.అనంతరం రవాణ శాఖ అధికారులు మీడియాతో మాట్లాడుతూ ఆ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ మెలగాలని ముఖ్యంగా యువత అధిక వేగంతో బైకులపై దూసుకెళ్తున్నారని స్నేక్ డ్రైవింగ్ ,సిగ్నల్ జంపింగ్లతో దీనివల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఇంట్లో వాళ్ళని నమ్ముకున్నవారు ఏదయినా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు కన్నీరు మున్నూరు అవుతారన్న సంగతిని గుర్తుంచుకోవాలని తెలియజేశారు, వాహనాలు నడిపేటప్పుడు మద్యపానం చేయకూడదని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదని అధికారులు డ్రైవర్స్ కు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆక్టోపస్ ఎస్పీ రవిచంద్ర మంగళగిరి ,తెనాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పార్థసారథి, రాఘవ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చిన నాయకుడు వైయస్ జగన్



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో దాదాపు 4 కోట్ల 46 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సచివాల యం-3, రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు లను ప్రారంభించి అనంతరం ఓవర్ హెడ్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇచ్చిన హామీలు సంపూర్ణంగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ అర్హులైన ప్రతిఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు . ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసి రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సకాలంలో సమకూరుస్తూ, పెద్దఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు శ్రీ కిలారి వెంకట రోశయ్య ప్రజలను కోరారు.

# మంగళగిరి పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు



మంగళగిరిటౌన్,మేజర్ న్యూస్: మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మద్దెడు శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన మల్లిఖార్జున రావు ను బాపట్ల జిల్లా సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ సెల్ సి.ఐ.గా బదిలీ అయ్యారు.. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సి.ఐ.శ్రీనివాసరావు గతం లో తెనాలి,బాపట్లలలో పని చేసి ప్రస్తుతం గుంటూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ సి.ఐ.గా పని చేస్తూ మంగళగిరి పట్టణ సి.ఐ. గా బదిలి పై వచ్చారు. మంగళగిరి పట్టణ సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేరాల నియం త్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.... ఆరేటి రామారావు



పొన్నూరు మేజర్ న్యూస్ : సుదీర్ఘ కాలం గా భవన నిర్మాణ కార్మి కులుగా పనిచేస్తూ అనారోగ్యానికి గురి అయినటువంటి కార్మి కులను ప్రభుత్వం దూర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందించాలని పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు భవనానికి బోర్లు తీసే కార్మికుడు మండే మహేంద్ర అనే కార్మికుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని ఆయన చింతలపూడి గ్రామానికి సంబంధించిన కార్మికుడు ఆయనకు డయాలసిస్ మరియు ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడినదని అందుకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి ఆ కార్మికుని ఆదుకోవాలని కోరారు చింతలపూడిలో అతని నివాసానికి వెళ్లి బోర్ ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల సుధీర్ కొండేటి బ్రహ్మం గురుప్రసాద్ అచ్చయ్య తిక్కవరపు సుబ్బారావు వినోద్ తదితరులు చింతలపూడి గ్రామానికి వెళ్లి మండే మహేంద్ర ని పరామర్శించి యూనియన్ నుండి ఎనిమిది వేల రూపాయలు అతనికి ఆర్థిక సహాయం అందించారు.

## ఉత్తమ బిఎల్ఓ అవార్డును అందుకున్న రజిని



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం ములుకుదురు గ్రామానికి చెందిన బిఎల్ఓ ఎన్. రజిని గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా ఉత్తమ బిఎల్ఓ అవార్డును అందుకున్నారు. బిఎల్ఓ రజిని ని పొన్నూరు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్, డిటి ఫణికుమార్, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఉల్లాసంగా రెండవ రోజు ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు



పొన్నూరు మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు జడ్పీ పాఠశాలలో గురువారం రెండో రోజు ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు జరిగాయి. పోటీలను మున్సిపల్ కమిషనర్ నయూంఅహ్మద్ ప్రారంభించారు. చేబ్రోలు– పెదకాకాని మహిళ ఖోఖో, పెదకాకాని– చేబ్రోలు మహిళ వాలీబాల్ పోటీలు జరిగాయి. రెండు టీంలలో గెలుపొందిన క్రీడాజట్లుపొన్నూరు జట్టుపై ఆడారు. ఆడుదాం ఆంధ్ర క్రీడసిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ -2 లో4వ దశ క్రికెట్ పోటీలు ప్రారంభం




మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో మంగళగిరి ప్రీమియర్ లీగ్ –2 పోటీలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. గురువారం నుంచి 4వ దశ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. 17వ రోజు దాడీ ఎఫ్‌సి(జె.ఎస్.ఆర్) వర్సెస్ వల్లభనేని వెంకట్రావు యూత్ మధ్య జరిగిన మ్యాచ్ లో వల్లభనేని వెంకట్రావు యూత్ విజయం సాధించింది. పెనుమూలి క్రికెటర్స్ వర్సెస్ అన్‌స్టాపబుల్ మధ్య జరిగిన మ్యాచ్ లో అన్‌స్టాపబుల్ జట్టు విజయం సాధించింది. సీకే వారియర్స్ వర్సెస్ కొప్పరావూరు కాలనీ మధ్య జరిగిన మ్యాచ్ లో సీకే వారియర్స్ జట్టు, సీహెచ్?వి పాలెం అంబేద్కర్ యూత్ వర్సెస్ బాషా 786 మధ్య జరిగిన మ్యాచ్ లో బాషా 786 జట్టు, యూసీ లెవెన్ వర్సెస్ లోకల్ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్ లో యూసీ లెవెన్ జట్టు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే సిక్స్ కొట్టిన ప్రతి క్రీడాకారుడికి రూ. వెయ్యి నగదు బహుమతిని జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మరియు మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి రూ. లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతి రూ. 50 వేలను యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలలో ప్రధమ స్థానం సాధించిన కుమారి మైల తేజస్విని కు ఘన సత్కారం



పొన్నూరు మేజర్ న్యూస్ : వివేకా విద్యాసంస్థల లో కుమారి తేజస్విని జూనియర్ ఇంటర్ చదువుతూ జనవరి 19, 20, 21వ తేదీలలో తెనాలి ఏఎస్ఎన్ స్టేడియం నందు పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వారు నిర్వహించిన పవర్ వెయిట్ లిఫ్టింగ్ సౌత్ ఇండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సీనియర్ 76 కేజీ క్యాటగిరీ విభాగంలో పోటీపడి ప్రధమ స్థానంలో నిలిచింది. కుమారి తేజస్విని 320 కేజీలు బరువును ఎత్తడం ద్వారా పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో కుమారి మై లా తేజస్విని పొన్నూరు మరి యు బాపట్ల డైరెక్టర్ శ్రీ ఉప్పల సుకుమార్ బాబు అభినందించారు ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ చూపాలని కోరారు. క్రీడల ద్వారా విద్యార్థుల సృజనాత్మక శక్తి వెలికి తీయవచ్చునన్నారు.తేజస్విని కేవలం వెయిట్ లిఫ్టింగ్ నందే కాకుండా బాక్సింగ్ లో కూడా రాణించడం విశేష మన్నారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇలా తమకి అభిరుచి ఉన్న రంగంలో కూడా వారి సత్తాని చాటుకునే విధంగా పోటీ పడాలి అని అన్నారు ఇలాంటి విద్యార్థులకు వివేకా విద్యాసంస్థలు ఎప్పుడు ప్రోత్సహిస్తాయని అన్నారు. గతంలో తమ విద్యార్థులు స్టేట్ లెవెల్ లో చెస్ ఛాంపియన్ షిప్ అలానే గత సంవత్సరం తమ విద్యార్థి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్నేషనల్ స్థాయిలో నిలబడటం కూడా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఉప్పల సుకుమార్ బాబు తేజస్వినిని మెడల్ తో పాటు ప్రోత్సాహక నగదు బహుమతిని కూడా అందించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ బోసు, క్యాంపస్ ఇంచార్జి దిల్షాద్ , విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని మభ్య పెడుతున్న ఎమ్మెల్యే ముస్తఫా - మొహమ్మద్ నసీర్ విమర్శ

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం పొన్నూరు రోడ్ లో గల వాటర్ ట్యాంకుల వద్ద వాటర్ పైప్ లైన్ల మరమ్మత్తుల కోసం ఎటువంటి సమాచారం , అవగాహన లేకుండా పనులు ప్రారంభించారని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి నసీర్ గురువారం విమర్శించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని పైపులు మరమ్మతుల పనులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతురు గుంటూరు తూర్పు లో పది సంవత్సరాలుగా వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న ముస్తఫా గుంటూరు తూర్పులో అభివృద్ధిని అటకెక్కించింది గాక దాచుకోవడం దోచుకోవడం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నేడు నియోజకవర్గాన్ని గంజాయి డ్రగ్స్ కి అడ్డాగా మార్చారాన్నారు. గతంలో అధికారంలో లేని తప్పించుకున్న ఎమ్మెల్యే ఈసారి తన కమిషన్ల కక్కుర్తి తో నియోజకవర్గంలో జరగాల్సిన పనులు



అన్నిటికీ అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్న మంచి నీటి సమస్యను పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయన్నారు. గుంటూరు నగరానికి మంచినీటిని సరఫరా అందించే రిజర్వాయర్ అధ్వాన స్థితికి చేరుకుందని నేడు తూర్పు నియోజకవర్గంలో ఏ డివిజన్లో చూసినా వాటర్ పైపులు రిపేర్లలో ఉన్నా యన్నారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు చీదరించుకు ంటున్నారని ప్రజలను మభ్య పెట్టేందుకు ఎలక్షన్ల దగ్గర పడడంతో ఎమ్మెల్యే ముస్తఫా కొత్తనా టకానికి తెరదీశారని విమర్శించారు. అవగాహన లేని తనంతో పొన్నూరు రోడ్ లో గల ట్యాంకుల వద్ద ఉన్న పైపుల రిపేర్ల పేరుతో ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా వాటిని గుంతల తొవ్వి నీటి సరఫరా లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నసీర్ ధ్వజమెత్తారు. ఇలాంటి ఎన్ని నాటకాలు ఆడినా తూర్పు ప్రజలు ఈసారి ముస్తఫాను కచ్చితంగా తాడికొండ పంపించేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యల్లపుల అశోక్, వెల్లూరి కిరణ్, యాసీన్, ఖాసీం మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## శాస్త్ర సాంకేతికతతోనే శాస్త్రీయ పురోగతి - డాక్టర్ గిరీష్ సాహ్ని



మంగళగిరి మేజర్ న్యూస్: శాస్త్ర సాంకేతిక రంగాలతోనే శాస్త్రీయ పురోగతి సాధ్యమనీ, సైన్స్ అండ్ టెక్నాలజీ లేనిదే ఏ దేశమైనా అభివృద్ధి చెందలేదని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిరీష్ సాహ్ని పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం సాయంత్రం జరిగిన యూనివర్సిటీ 17వ విశిష్ట ప్రసంగ కార్యక్రమానికి హాజరై శాస్త్ర సాంకేతికత, శాస్త్రీయ పురోగతి, పరిశోధనలకు పెరుగుతున్న ఆదరణ గురించి ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక రంగ పరిశోధనలకు భారత్ తగినంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు డాక్టర్ గిరీష్ సాహ్ని పేర్కొన్నారు. యువ పరిశోధకులు, రీసెర్చ్ స్కాలర్లు కొత్త ఆలోచనలకు పదును పెట్టాలనీ, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. నూతన సృజనల దిశగా అడుగులు వేసేందుకు మార్గాలను అన్వేషించుకోవాలని పేర్కొన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా తన స్వాగతోపన్యాసంలో యూనివర్సిటీ పరిశోధనలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను, సహకారాన్ని వివరించారు. డాక్టర్ గిరీష్ విశిష్ట ప్రసంగంపై యూనివర్సిటీ సలహాదారు డాక్టర్ వజ్జా సాంబశివరావు, ఎస్ఆర్ఎం గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి నారాయణరావులు దృశ్యశ్రావ్యమ పద్ధతిలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం యూనివర్సిటీ ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కల్లూరి వినాయక్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపాలు డాక్టర్ గిరీష్ను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్, డాక్టర్ రాజపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎగ్జిబిషన్ ప్రారంభం**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత సైనిక కుటుంబాల అమర వీరుల ఫోటో ఎగ్జిబిషను వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా ప్రారంభించారు. గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలకు చెందిన 40 మంది అమరులైన సైనికుల ఫోటోలను, వారి పోరాట పటిమను వివరించే ఎగ్జిబిషన్ను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

## పొన్నూరు ప్రాంతానికి చెందిన వారిని జిల్లా కలెక్టర్ అభినందన

పొన్నూరు మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగాజిల్లా కలెక్టర్ వారి కార్యాలయం గుంటూరు లో గురువారం జరిగిన కార్యక్రమంలో పొన్నూరు ప్రాంతానికి పలువురిని చెందిన కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను బహుకరించ డం జరిగింది. పొన్నూరు నియోజకవర్గము నకు సంబంధించి, ఎస్ ఎస్ ఆర్ 2024 కు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి నందులకు గాను పొన్నూరు ఎంఈఓకే శ్రీనివాసరెడ్డి ఉత్తమ సూపర్వైజర్ గాను, కే చిన్న హనుమంతు నాయక్ డి దివ్య రాణి, చేబ్రోలు కు చెందిన జే ఫణి ప్రవళిక నంబూరు కు చెందిన ఆర్ అనీష్ ఉత్తమ బిఎల్ఓ గాను వీరికి ఉత్తమ ఎన్నికల సిబ్బందిగా గుర్తించి ఘనంగా సత్కరించారు. వీరిని పొన్నూరు ఎమ్మార్వో శ్రీకాంత్ కేదార్నాథ్ ఎన్నికల నిర్వహణ అధికారి ఫణి కుమార్లు అభినందించారు.



# ప్రజాస్వామ్యంలో బలమైంది ఓటు హక్కు - జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఓటు హక్కును రాజ్యాంగం మనకు ఉచితంగా ఇచ్చిన హక్కుగా భావించకుండా, డబ్బు, ప్రలోభాలకు లోనుకాకుండా బాగా ఆలోచించి ఓటు హక్కును వినియోగించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్ధసారథి అన్నారు. బుధవారం 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్ధసారథి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి , డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు, ఆర్డిఓ పి. శ్రీఖర్ , నగరపాలక సంస్థ అదనపు కమిషనరు లక్ష్మీ శివజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్ధసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకొని ఓటింగ్ సందర్భంలో తప్పక తమ ఓటును వేయాలన్నారు. ఓటు హక్కును రాజ్యాంగం మనకిచ్చిన ఉచిత హక్కుగా భావించకుండా బాధ్యతగా ప్రతి పౌరుడు తమ ఓటును సద్వినియోగపరచాలన్నారు. ప్రలోభా లకు , డబ్బులకు తలొగ్గకుండా తమ ఓటు హక్కును వినియోగించాలన్నారు. ఇటీవల జరిగిన ఓటరు నమోదు కార్యక్రమంలో ఎక్కువ మంది యువతను నమోదు చేయడం జరిగిందని తెలిఎనందున యువత తమ ఓటును సద్వినియోగపరచాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలు ఎన్నుకున్న వారే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పరిపాలన సాగిస్తారన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ ఎక్కువగా జరిగేందుకు పోలింగ్ బూతులను ఎక్కువగా ఏర్పాటు చేస్తే మరింత సౌకర్యవంతంగా వుంటుందన్నారు. డబ్బుకు , ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛంధంగా ఓటు వేయడం మన నుండే ప్రారంభమయ్యేట్లు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. మన వల్ల క్యాండిడేట్లు ఖర్చు చేసే పరిస్థితి లేకుండా చేద్దామన్నారు. ఈ విధంగా భవిష్యత్తులో రాష్ట్రాన్ని , దేశాన్ని చక్కదిద్దుదామని ఆశిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు 14 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. 2011 వ సంవత్సరం నుండి ప్రతి ఏడాది జనవరి 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అన్నారు. ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని తమను తాము పాలించుకోవడం జరుగుతుందన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన యువతి , యువకులు ఓటరుగా నమోదు కావడం , ఓటరుగా నమోదు అయిన అనంతరం ఎన్నికల సంఘం నిర్ణయించిన తేదీన పోలింగ్ లో విధిగా పాల్గొని తమ ఓటును సద్వినియోగపరిచే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఓటరు జాబితాలో ఎన్రోల్ కాకుండా ఉండడం , కొంతమంది ఎన్రోల్ అయినప్పటికి ఓటు వేయకపోవడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేయాలనే ఉద్దేశ్యంతో అనేక విధాల ప్రచార కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ప్రత్యేక డ్రైవ్ ల ద్వారా కాలేజీ లలోని యువతకు అవగాహన కల్పించి ఓటు నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి కాలేజీ లో అంబాసిడర్ ను ఏర్పాటు చేసి యువతను ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం కల్గిన భారత దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతి , యువకులకు కులాలు , మతాలు , వర్గాలు , లింగ వివక్ష లేకుండా ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. అక్టోబర్ మాసంలో జారీ చేసిన డ్రాఫ్ట్ రోల్ లో 14 వేల పైచిలుకు యువత ఉండగా , ప్రత్యేక డ్రైవ్ ల వల్ల జనవరి 22 వ తేదీన విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాలో 35 వేలకు చేరిందన్నారు. జిల్లాలో 14 వేలకు పైగా దివ్యాంగులు 33 వేలకు పైగా వృద్ద ఓటర్లు ఉన్నారని , వీరు ఇంటి వద్దే ఓటు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రకటించిన తుది ఓటర్ల జాబితాలో ఓటర్లు తమ పేరును సరిచూసుకోవాలన్నారు. ఒక వేళ వారి పేరు జాబితాలో నమోదు కాకుండా వుంటే ఇప్పటికీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# రైతుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే - రావిపాటి సాయి కృష్ణ

గుంటూరు, మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని పరిరక్షణ మహొద్యమం 1500వ రోజు పూర్తి చేసుకున్న సందర్భముగా అమరావతి పరిరక్షణ యువజన జెఏసి కన్వీనర్ రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రైతులకు సంఘీభావంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత బృందావన్ గార్డెన్స్ నుండి ప్రారంభమైన ర్యాలీ లక్ష్మీపురం లాడ్జి సెంటర్ శంకరవిలాస్ మీదగా హిందుకళాశాల సెంటర్లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకొని అమరజీవి విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలుగు తల్లి విగ్రహం వద్ద ముగించి తెలుగుతల్లి విగ్రహానికి నివాళులర్పించి అమరావతి రాజధాని ఉద్యమంలో మానసిక వేదనతో అసువులు బాసిన రైతులకు శ్రద్ధాంజలిగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా యువజన జెఏసి కన్వీనర్ రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి జెఏసి గుంటూరులో చేపట్టిన బైక్ ర్యాలీ 1500 రోజుల అమరావతి రైతులు మహిళల వీరోచిత పోరాటానికి మరియు రాజధాని కోసం అసువులు బాసిన అమరవీరులకు ఇటీవల రాజధాని తరలింపు బాధతో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన దళిత జెఏసి కన్వీనర్ గడ్డం మార్టిన్ లూథర్ కు అంకితం అని నాలుగున్నరేళ్లుగా అమరావతిలో అసువులు బాసిన రైతుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు నవ నగరాల పేరుతో ఒక సెల్ఫ్ ఫైనాన్స్ కాపిటల్ గా సొంతంగా ఆర్థిక వనరులు సమకూర్చుకోగల రాజధానిని నిర్మించి 17 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పనకు శ్రీకారం చుడితే వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక విచ్చిన్నం చేసి ఎపి యువతకు 17 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ముఖ్యమంత్రి గండి కొట్టరాని



ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో నేడు పట్టభద్రుల్లో 73 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు. యువజన జెఏసి సభ్యులు జనసేన నాయకులు ఆళ్ల హరి మాట్లాడుతూ ప్రాణసమాన మైన భూమిని రాష్ట్ర భవిష్యత్ కోసం ఇస్తే రాజకీయ కక్షల కోసం నాశనం చేయటాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు తీవ్రంగా ఖండిస్తున్నారని రానున్న రోజుల్లో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వం తో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి కలల సాకారం అవ్వటం తధ్యమని అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ అమరావతి అనేది తెలుగు వారి సంపద తెలుగువారి ఆత్మగౌరవ రాజధానిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరమ్ నేతలు భాష్యం నరసయ్య ,రైతు నాయకులు రావిళ్ల వెంకటయ్య, శ్రీనివాసరావు,వెలివెళ్ళి సుబ్బారావు,ప్రత్యేక హెూదా సాధన సమితి నేత షేక్ జిలాని,అర్బన్ టిడిపి ప్రధాన కార్యదర్శి సౌపాటి రత్నం, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి కె ఎమ్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి బాజి మాస్టర్, రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి మధుమంచి శ్రీనివాసరావు,అమరావతి ఉద్యమ మహిళా నాయకురాలు పేరం అనిత కుమారి,జనసేన యువజన నేతలు బందెల నవీన్ బాబు,మురళి, రాష్ట్ర బిసి సెల్ నాయకులు రాచకొండ లక్ష్మయ్య, ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,అధికార ప్రతినిధులు సింగు గోపి,షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్శులు మన్నెం శ్రీనివాస్ రావు ,కార్యదర్శులు వేమా విజయ్ కాంత్,పఠాన్ అత్తవుల్లా ఖాన్,మాచవరపు దాసు, గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్,పశ్చిమ ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్,ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, గుంజి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులు కోలా మల్లికార్జునరావు,శ్రీపతి రాంబాబు,48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు చెరుకుపల్లి నాగరాజు,యువజన నాయకులు చిక్కాల శివ,శొంఠినేని అనిల్,షేక్ ఫర్వేజ్,శేషాద్రి సాంబశివరావు,సింగు నాగమల్లేశ్వర రావు,దుర్గా,సాయి పృథ్వీ,టిడిపి జనసేన నేతలు మన్నవ వెంకటేశ్వరావు ,కొల్లా నాగ సుబ్బారావు, రాముడు,మల్లెంపూడి శ్రీనివాస్,దేవభక్తుని శ్రీనివాస్,కార్మిక నేతలు తాడికొండ వెంకటేశ్వరావు, ఘంటా వెంకటేశ్వరావు, ఆంజనేయులు, స్వామి , ఆలా సతీష్ లతో పాటూ వివిధ పార్టీల ప్రజాసంఘాల రైతు యువత విద్యార్థి నేతలు అమరావతీ మద్దతు దారులు పెద్దసంఖ్యలో పాల్గొని అమరావతి మద్దతుగా నినాదాలు చేసారు.

# అట్రాసిటీ కేసులో దర్యాప్తు వేగవంతం



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మరావు మాదిగ ఈనెల 17వ తేదీన గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్ గా పని చేసే మురళీకృష్ణ కులదూషణ చేశారని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.గురువారం తెనాలి డిఎస్పీ జనార్దనరావు దర్యాప్తు చేపట్టారు.సంఘటన స్థలాన్ని పరీశీలించి బాధితులతో పాటు ప్రత్యక్ష సాక్షులను విచారణ చేశారు.ఆయన వెంట సిఐ శ్రీనివాసరెడ్డి,ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు ఉన్నారు.

# తాడికొండ నియోజకవర్గ ఆడుదాం ఆంధ్ర పోటీల్లో సిరిపురం మహిళా క్రీడాకారుల సత్తా



మేడికొండూరు, మేజర్ న్యూస్: తాడికొండ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో రెండో రోజు గురువారంకబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో మహిళా విభాగం లో మేడికొండూరు మండలం తన సత్తాను చాటుకుంది. ఫైనల్లో తుళ్లూరు మహిళా జట్టు పై జరిగిన మ్యాచ్ లో తుళ్లూరు 33 పాయింట్లు సాధించగా మేడికొండూరు53 సాధించి 20 పాయింట్ల తేడాతో మేడికొండూరు క్రీడాకారులు సత్తా చాటుకున్నారు. సిరిపురం గ్రామ సచివాలయం కి సంబంధించిన మహిళా క్రీడాకారుల వారి ఆట తీరును పలు పీఈటీలు, క్రీడాకారులు, ప్రేక్షకులు ప్రత్యేకంగా అభినందించారు.

# రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేత




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా వారు జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు ని కలసి ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పైన జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసినారు. అలాగే జిల్లాస్థాయి ఈహెచ్ఎస్ కమిటీ నందు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు మరియు ఉద్యోగులకు ఇస్తున్నటువంటి ఈ హెచ్ ఎస్ రాయితీలను మరియు నెట్వర్క్ హాస్పటల్ నందు ఉద్యోగులకు నగదురహిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకునేలా జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా వినతి పత్రంలో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా తో పాటు జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బాధితులంతా తెదేపా స్టార్ కాంపైన్స్




గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సీఎం జగన్ బాధితులంతా తెదేపాకు స్టార్ క్యాంపైనర్లు అని టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు. ఉరవకొండలో ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలకు మన్నవ మోహనకృష్ణ ఘాటుగా స్పందించారు. ఈరోజు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఆసరా పథకం కింద నిధులు విడుదల చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ వాస్తవానికి ఆ నిధులు మహిళల ఖాతాలోకి చేరకుండా నాయకుల జేబుల్లోకి చేరుతుందని తెలిపారు. చంద్రబాబును, పత్రికల యజమానులను తిడుతూ తనకు మీడియా లేదని చెబుతూ ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వానికి పతనం తప్పదనే వాస్తవాన్ని గ్రహించే జగన్ ఇలా బేలగా మాట్లాడుతున్నారన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన గళం విప్పుతున్న ప్రతి ఒక్కరూ స్టార్ క్యాంపెయిన్ లే అన్నారు. పంట నష్టం, భీమా పరిహారం అందని అన్నదాతలు నష్టపోయిన నిరుద్యోగులు అంగన్వాడిలో, పోలీసులు,జే బ్రాండ్ తో పుస్తెలు తగిన మహిళలు 27 పథకాలతో నష్టపోయిన దళితులు 37 పథకాల రద్దుతో నష్టపోయిన బీసీలు, ముస్లింలు ఇలా టిడిపి పార్టీకి స్టార్ క్యాంపెనర్లే అని మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఐదేళ్ల పాలనలో మహిళల అభ్యున్నతికి ఏం చేశారో చెప్పుకోలేక చంద్రబాబు నాయుని దూషిస్తున్నారని మన్నవ మోహనకృష్ణ ధ్వజమెత్తారు. మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించి పాలనలో భాగస్వామ్యం చేసింది తెదేపానే అని గుర్తు చేశారు. జగన్ అరాచక పాలనలో బాధితులంతా రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బటన్ నొక్కితే అక్కా చెల్లెమ్మల ఖాతాలోకి నేరుగా నగదు జమవుతుందని అంటున్నారే గాని నిజానికి ఆ నగదు తాడేపల్లి ప్యాలెస్ చేరుతుందని స్పష్టం చేశారు.

# రాజ్యాంగం అమలైన రోజుగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి



గుంటూరు:మేజర్ న్యూస్ : దేశ తలరాతను మార్చేది ఓటు హక్కు మాత్రమే అని నేడు జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజ్యాంగం అమలైన రోజుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఓటు అనే ఆయుధం స్ఫూర్తి ప్రదాత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమె అని ఆయన రాసిన రాజ్యాంగం అమలవుతున్న సందర్భంగా నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మాల మహానాడు ఆధ్వర్యంలో ఆయన కల్పించిన హక్కుల్లో ప్రధానమైన ఓటు హక్కు గురించి ఈ రాష్ట్రంలో దేశంలో ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకొని బడుగు బలహీన వర్గాల తో పాటు ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించడానికి అంబేద్కర్ పడినటువంటి కష్టం వర్ణనాతీతం కానీ నేడు ఎన్నికల సమయంలో కనీసం ఓటును కూడా వినియోగించుకోలేని పరిస్థితుల్లో కొంతమంది ప్రజలు ఉన్నారని తమ ఓటును వినియోగించుకున్న నాడే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్నట్లు అవుతుందని దేశంలో గ్రామ స్థాయి పౌరుడు నుంచి దేశ ప్రథమ పౌరుడు వరకు వారి తలరాతలను ఓటు అనే హక్కు ద్వారా మార్చుకోవచ్చని ఆనాడు అంబేద్కర్ ఎన్నో వ్యయ ప్రయాసాల ద్వారా హక్కును అందిస్తే నేడు ఓటుని మద్యానికి ధనానికి అమ్ముకుంటూ ప్రజాస్వామ్యంలో సరైన వ్యక్తిని ఎన్నుకునే అవగాహనను కోల్పోతున్నారని ఓటు హక్కు గురించి అధికారులు ప్రతి మండల స్థాయిలో అవగాహన ఏర్పాటు చేయాలని అలాగే నేడు జరగనున్న గణతంత్ర దినోత్సవం వేడుకలు ప్రధానంగా ఈ దేశానికి స్వాతంత్ర అనంతరం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలైన రోజుని దేశ ప్రజలు మరచి పోయేలా అధికారులు ప్రజాప్రతినిధులు తమ కార్యాచరణను చేస్తున్నారని దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు బదులుగా రాజ్యాంగం అమలైన రోజుగా పిలిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ని తీసుకువెళ్లాలని తెలియజేయడం జరిగింది అంతేకాక అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రామాణికం గా ఉండాలంటే ప్రధానంగా విద్యార్థి దశ నుండే పాఠ్యాంశంలో భారత రాజ్యాంగాన్ని చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లాలని విద్యార్థుల్ని ఆ స్థాయిలో తీర్చిదిద్దేల రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఉండాలని తెలియజేశారు. ఈ సంద ర్భంగా సానుకూలంగా స్పందించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఖచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు ఉంటారని తెలియజేస్తూ హామీ ఇచ్చారు.

# రైతులకు శాస్త్ర సాంకేతికత అందాలి

పెదనందిపాడు మేజర్ న్యూస్ : పెదనందిపాడు మండలంలోని పాలపర్రు గ్రామంలో గత ఆరు రోజులుగా బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే పలు రకాల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ హసీనాబాను తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు శాస్త్ర సాంకేతికను తెలియజేయాలని , వ్యవసాయ రంగంలో మెలకువలను విద్యార్థుల ద్వారా గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సునీత సెక్రటరీ శ్రీనివాసరావు అధ్యాపకురాలు డాక్టర్ బింధ్య వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





# గణతంత్ర దినోత్సవాన్ని గౌరవిద్దాం

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు....



## నేడే రిపబ్లిక్ డే

## దేశ ప్రతిష్ట పెంచిన రాజ్యాంగం

## బ్రిటిష్ సంకెళ్ల నుంచి భరతమాతకు విముక్తి

## కొత్త పుంతలు తొక్కిన జాతీయోద్యమం

## దేశ మునుగడకు రైతులే వెన్నెముక

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్నిసంపూర్ణ గణతంత్రదేశంగా ప్రకటించారు. వ్యాపారం కోసం దేశానికివచ్చిన ఆంగ్లేయులు నాటి పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకున్నారు. దేశంలోని అనైక్యతను ఆసరగా చేసుకుని క్రమంగా పట్టుసాధించారు. రాజ్యాలు, సంస్థాలుగా ఉన్న భారతావనిని.. విభజించు పాలించు అనే విధానాన్ని అవలంభించిన బ్రిటిషర్లు.. అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలు పాటు ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన మాన ప్రాణత్యాగాలు చేశారు. అహిం స అనే ఆయుధంతో భారతీయులనుఒక్కతాటిపైకి తీసుకొ చ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించారు.

అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తారు. దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించు కుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి.

అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు.

లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలా బాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగాపరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు పిలుపు కూడా ఇచ్చింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకిచిరస్థాయికల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారు.జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది.. భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌నుఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేడ్కర్ ఛైర్మన్‌ను నియమించారు. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలనుపరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకురెండుసంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది.

భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ,అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాలనుంచిగ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారతపౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలోనడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేసి,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్నిరూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణస్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది.

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం వేళ గణతంత్ర పరేడ్‌కుపోటీగా అదేరోజున సాగుచట్టాలకు వ్యతిరేకంగా భారీఎత్తున రైతుల పరేడ్ నిర్వహించడం గమనార్హం. ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రంలో రైతులు, కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆ రోజు స్వాతంత్ర్యం తెచ్చిందీ రైతులే.. ఈ 74 ఏళ్ల స్వతంత్ర భారతం యొక్క మనుగడను కాపాడుతున్నదీ రైతులే అనిప్రజాస్వామ్యవాదులు అంటున్నారు.ఇక, తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారతరాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వీదేశీపాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్‌డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.




## మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి, బదిలీలు చేపట్టాలి

### గుడివాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన.

గుడివాడ, మేజర్ న్యూస్: మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి, బధిలీలు చేపట్టాలని, అలాగే పిఎఫ్ సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ గుడివాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ నిరసన చేపట్టినట్టు ఆశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలపై నినదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశాఖ పట్టణ అధ్యక్షులు ఈడే వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కే సతీష్ కుమార్, భాష, రాజేష్ మురళి, శ్రీను, లోలాక్షి, ప్రమీలారాణి ఆశా, బేగం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి శాంతి కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పురాతన దేవాలయం అయిన లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ఆవరణలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం గురువారం పుష్య శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వార్షిక కళ్యాణ మహోత్సవం ఆగమ పండితులు దివి వెంకట సాయి పార్థ శ్రీనివాస బ్రహ్మత్వంలో వైభవంగా నిర్వహించగా దివి మనోజ్ దంపతులు కళ్యాణ కర్తలుగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వారికి విశేష అభిషేకాలు, అంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గోని సామూహికంగా హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. అర్చక స్వాములు దివి వెంకట రామాచార్యులు, అప్పలాచార్యులు, బాలకృష్ణమాచార్యులు, పాంచజన్యకుమార్, నరసింహామూర్తి తదితరులు పాల్గోని భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి కళ్యాణ అక్షింతలను అందచేశారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పట్లను పర్యవేక్షించారు.



## జనసేన పార్టీకి గాజు గ్లాసు ఇవ్వడం సుభ సూచికం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించడం సుభ సూచికం అని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించడం జరిగిందని 2019 లో ఇదే గాజు గ్లాసు గుర్తుపై ఎన్నికల్లో పోటీ చేయడం, మరళా 2024లో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించినందుకు కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలియచేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆద్వర్యంలో పార్టీకి గాజు గ్లాసు గుర్తు ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి పవన్ కళ్యాణ్ న్యాయకత్వం బలపరచి జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకురావాలన్నారు. జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, సీనియర్ జనసైనికులు మత్తి సుబ్రహ్మణ్యం, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఆళ్ళమళ్ళ చందుబాబు, పట్టణ కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా రూపకల్పనలో..

## బీఎల్‌వోల సేవలు భేష్

**విశేష సేవలందించిన బీఎల్‌వోలకు ప్రశంసా పత్రాలు అందించిన కలెక్టర్ డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లాలో ఎస్ఎస్ఆర్–2024 ద్వారా దోష రహిత, ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పనలో క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వో) అందించిన సేవలు గొప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో నిబద్ధతతో భాగస్వాములై, సేవలందించిన 48 మంది బీఎల్‌వోలకు కలెక్టర్ డిల్లీరావు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనకు ఇంటింటి సర్వే, అర్హులైన వారు కొత్తగా ఓటు నమోదు చేసుకునేలా చూడటం, ప్రత్యేక ప్రచార శిబిరాల్లో కీలక భాగస్వామ్యం అందించడం, స్వీప్ కార్యక్రమాల విజయవంతానికి కృషిచేయడంలో బీఎల్‌వోలు కీలకపాత్ర పోషించారని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పై అదనపు చార్జీలు వసూలు చేస్తే

## చర్యలు తప్పవు

**ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కొంతమంది వంట గ్యాస్ పంపిణీదారులు వినియోగదారుల నుంచి బిల్లులో సూచించిన మొత్తం కంటే ఎక్కువ సొమ్ము డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కాలంలో కొంతమంది వినియోగదారుల నుంచి ఈ మేరకు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వంటకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ కు బిల్లులో ఉన్న మొత్తము కంటే అధికముగా వినియోగదారులు చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. కొందరు గ్యాస్ డెలివరీ బాయ్స్, గ్యాస్ ఏజెన్సీ యజమానులు వారి గోడౌన్ నుండి డెలివరీ పాయింట్ దూరంగా ఉన్నందున ట్రాన్స్ పోర్ట్ చార్జీల క్రింద అధికముగా చెల్లించవలెనని గ్యాస్ వినియోగదారుల వద్దనుండి బిల్లు పై వున్న మొత్తం కంటే అధికముగా వసూలు చేయడం చట్టరీత్యా నేరపూరిత చర్యగా వివరించారు. జిల్లాలోని అన్ని కంపెనీల ఎల్.పి.జి. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, సంబంధిత అధికారులకు ఈ విషయంపై ఆదేశములు జారీ చేశామన్నారు. జిల్లా వద్ద గ్యాస్ వినియోగదారులు వారి బిల్లు పై వున్న గ్యాస్ ధర మాత్రమే చెల్లించాలన్నారు. ఎలాంటి అదనపు రవాణా చార్జీలు చెల్లించవలసిన అవసరం లేదని, ఎవరైనా అధిక మొత్తమును డిమాండ్ చేస్తే వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు 1967, లేదా 18002333555కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. అలాగే గ్యాస్ సిలిండర్ లోని గ్యాస్ బరువుపై అనుమానం ఉంటే డెలివరీ బాయ్ వద్దవున్న తూకం పరికరాం ద్వారా సరి చూసుకునే హక్కు వినియోగదారులకు ఉందన్నారు. సిలిండర్ కు వున్న సీలు పై అనుమానం ఉంటే వినియోగదారుని సమక్షములో సీలు తీసి చూపించవలసిన భాధ్యత డెలివరీ బాయ్‌కు ఉందని వినియోగదారులు గుర్తించాలన్నారు. సిలిండర్ సరఫరాలో, అధిక ధరలు వసూలు చేయడం వంటి అంశాలలో పైన సూచించిన టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవాలని చెప్పారు.

### చల్లపల్లి మండల గ్రామాల్లో ఓటర్ల దినోత్సవం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం చల్లపల్లి మండలంలోని గ్రామాల్లో నిర్వహించారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, తహసీల్దార్ కె.గోపాలకృష్ణలు పాల్గొని సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, వీఆర్వో చల్లపల్లి ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు..

# ఓటు హక్కు ప్రాధమిక బాధ్యత




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఓటు హక్కు ప్రాధహిక భాద్యత అని పలువురు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రి కళాశాల మన టివి భవనంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వీర కుమారి అధ్యక్షతన గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వి పార్వతి పాల్గోని ఓటర్‌గా నమోదు కావడం ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల గురించి వివరించి, ఓటు హక్కు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఓటు హక్కు చరిత్రను ఎన్నికల సంఘం తెచ్చిన సంస్కరణలు, రాజనీతి, రాష్ట్ర అధ్యాపకులు వివరించారు. దేశ భవిష్యత్తును నిర్ధారించే యువత ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఎం.ఇ.ఒ. ఎన్ శివశంకర్ రావు అన్నారు. మన భవిష్యత్తును తీర్చి దిద్దే చట్టాను చేసే ప్రభుత్వం మనమే ఎంచుకోవడానికి ఓటుహక్కు అవసరం అని ఐ.క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ బి సంధ్య సూచించారు. తహశీల్ధార్ ఎల్ శివరామకృష్ణ విద్యార్థుల చేత ఓటర్స్ డే సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం అని 18 సంవత్సరాలు దాటిన విద్యార్ధులందరూ ఓటర్‌గా నమోదు కావాలని డిప్యూటీ తహశీల్ధార్ ఎ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సీనియర్ ఓటర్లను దుసాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఓటర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్ధులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్య, డ్రాయింగ్ పోటీలలో ప్రధమ, ద్వితీయ, తృతియ స్ధానాల్లో నిలిచిన విద్యార్ధులకు బహుమతి ప్రదానం చేశారు. ముందుగా ఓటు హక్కు ప్రాధాన్యత తెలిపే ప్లే కార్డులతో నినాదాలతో ప్రభుత్వ డిగ్రి కళాశాల నుండి ప్రధాన రహదారులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# పుష్యపౌర్ణమిని శాఖాంభరి జయంతిగా జరుపుకోవడం విశేషం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పుష్యపౌర్ణమిని శాఖాంభరి దేవిగా, దుర్గావతరంగా భావిస్తూ పురాతన కాలంలో భూమి ఎండిపోయినప్పుడు వంత సంవత్సరాలు వర్షాలు లేనప్పుడు చుట్టూ కరుపు కారణంగా గందరగోళం ఏర్పడిందని భూమి యొక్క అన్ని జీవులు నీరు లేకుండా దాహంతో చనిపోవడం ప్రారంభించాయి. ఆ నాటి నుండి పుష్య పౌర్ణమికి పౌషి అనే పేరు రావడం ఆ రోజు వస్త్ర దానం చేయడం మంచిదని తలచి ప్రతి సంవత్సరం శాఖాంభరి జయంతిగా కూడా జరుపుతున్నారు. అన్ని మొక్కలు, వృక్షాలు ఎండిపోయి సంక్షేమం సమయంలో భగవతీ దేవిని భక్తులంతా కలిసి ఆరాధించారు. ఆమె భక్తుల పిలుపు విన్న దేవత భూమిపై శాఖాంభరిగా అవతరించి భూమిని వర్షపు నీటితో తడిపింది. ఈ భూమిపై జీవితాన్ని ప్రజలంతా పుంజుకోవడంతో దేవత యొక్క అవతారాన్ని శాఖాంభరిగా పూజిస్తారు. ఆనాటి నుండి శాఖాంభరి పూర్ణిమ లేదా శాఖాంభరి జయంతిగా జరుపుకోవడం దేవి భగవతంలో ప్రస్తావించబడింది. ఈ సందర్భంగా గురువారం శాఖాంభరి దేవి ఉత్సవాన్ని పురస్కరించుకుని పలు రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో సుందరంగా అలంకరించి పురాణగాధను తెలుసుకునేందుకు ఇష్టపడుతుంటారు. వేదకాలంలో దుర్గామాసరుడు అనే రాక్షసుడు అతను బ్రహ్మ గురించి ఘోర తపస్సు చేసి వేదాలను తపనులో దాచుకున్నారు. వేదాలు, పూజలు, యజ్ఞాలు, యాగాలు, క్రతువులు అన్నీ మర్చిపోయారు. తత్ ఫలితంగా దేవతలకు ఆయుష్ అందక శక్తిహీనులైపోయారు. నదులన్నీ ఎండిపోయి వర్షాలు లేక, వృక్ష జాతి నశించి లోకమంతా ఆకలితో అలమటించ సాగింది. ఋషులు, దేవతలు సర్వశక్తి స్వరూపిణి అయిన పార్వతి దేవిని ప్రార్ధించారు. ఆ దేవి కరుణతో శతాక్షిగా అనేకమైన కనులతో భూమి మీదకు వచ్చింది. బీడలు బారిన భూమిని, కరువు కాటకాలను లోకంలో ఉన్న దుస్థితిని చూసి అమ్మవారి ఒక కనులో నుంచి నీరు రాగా ఆ నీరు ఏరులై, వాగులై నదులన్నీ నిండి లోకమంతా ప్రవహించింది. అయితే భూములు సాగు చేసి పండించడానికి కొంత వ్యవధి పడుతుందని, ప్రజల ఆకలి వెంటనే తీర్చడానికి అమ్మవారు అమితమైన దయతో శాఖాంభరి అవతారం దాల్చి పలు రకాలైన కూరగాయలు,పండ్లతో సహా ఒక పెద్ద చెట్టులా దర్శనం ఇచ్చింది. ప్రజలంతా ఆ కాయకూరలు తిని ప్రాణాలు నిలుపుకున్నారు. ఎన్ని కోసుకున్న తరగని సంపదతో అమ్మవారు వచ్చింది. అమ్మవారి అపరిమితమైన కరుణ కటాక్షాలకు ప్రతీకయే శాఖాంభరి అవతారం. పార్వతిదేవి దుర్గగా తన నుండి ఉద్భవించిన కాళీగా, భైరవి, శాంబవి, త్రిపుర మొదలై శక్తులతో దుర్గా మశురినితో రాక్షససైన్యాలతో తోమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి చివరకు దుర్గామశురిని సంహరించిందన్నారు.

# మెగా జాబ్ మేళా



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణ జిల్లా – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపి.ఎస్.ఎస్.డి.సి), జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త అధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను గురువారం నుండి గుడివాడ లోనీ వి.కె.అర్. వి.ఎన్.బి ఀ ఎ.జి.కె ఇంజనీరింగ్ కళాశాలలో "మెగా జాబ్ మేళా" నిర్వహించినట్లు ఉపాధి కల్పన శాఖ అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావులు సంయుక్త ప్రకటన తెలియజేసారు. ఉపాధి కల్పన శాఖ అధికారి విక్టర్ బాబు మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళుతుంది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్. హెచ్. వి. ప్రసాద రావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో తమ కళాశాలలో ఇటువంటి జాబ్ మేళాను నిర్వహించినందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో ఎఫ్రానిక్స్, చందు సాఫ్ట్ టెక్నాలజీస్, హెటిరో లాబ్స్, ముత్తూట్ ఫైనాన్స్, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, సుధీర్ టింబర్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ ప్రిన్స్, వి.ఎన్.ఆర్ జువెలర్స్, మోహన్ స్పిన్‌టెక్స్ లిమిటెడ్, నవత ట్రాన్స్పోర్ట్, మెడ్ ప్లస్ ఫార్మసీ,వరుణ్ మోటార్స్, సంతోష్ ఆటోమోటర్స్, రిలయన్స్ జియో వంటి 14 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. మొత్తంగా 423 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 109 ఎంపికయ్యారని, 128 మంది తదుపరి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్. హెచ్. వి. ప్రసాద రావు, విక్టర్ బాబు, ఉపాధి కల్పన శాఖ అధికారి, శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, వి.వెంకటేశ్వర కోదండ రామయ్య, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, బి.కళ్యాణ్ కుమార్, కళాశాల డైరెక్టర్, నవీన్ కుమార్, కళాశాల టి.పి.వో, శ్రీ జయరాజు, వైపి – ఎన్‌సిఎస్, ఎపిఎస్ఎస్‌డిసి సంస్థ సిబ్బంది, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోలేని వారు ప్రశ్నించే అధికారం కోల్పోతారు






**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఓటు హక్కు వినియోగించుకోలేనివారు మిగిలిన ప్రజల ఓట్లతో ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థిని ప్రశ్నించే అధికారం కోల్పోతారని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ సర్కిల్ (పాత లక్ష్మీ టాకీస్) నుండి జిల్లా పరిషత్ వరకు ప్రజలతో ఓటు విలువ, ప్రాధాన్యత అంశాల నినాదాలతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఎంతో అందంగా తీర్చిదిద్దిన రంగురంగుల రంగవల్లికలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రసంగాన్ని, విలువిద్యలో ఆసియా క్రీడోత్సవంలో బంగారు పతాక విజేత జ్యోతి సురేఖ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం గురించి వివరంగా తెలిపారు. ఈ రెండు వీడియోలను బిగ్ స్క్రీన్ ద్వారా అందరూ వీక్షించారు. అనంతరం సభలో పాల్గొన్న వారందరి చేత ఓటు ప్రతిజ్ఞ చేయించారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఎంతో ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంత పవిత్రమైనదో విధిగా తెలుసుకోవాలన్నారు. పూర్వకాలంలో ఓటు ద్వారా తమ అభిప్రాయం తెలియజేసే విధానం కేవలం రోమన్ సామ్రాజ్యంలోనే ఉండేదని కలెక్టర్ చెప్పారు. ఓటు అనేది ప్రాణం కన్నా ఎక్కువ అని చెబుతూ, మన దేశంలో ఎందరో త్యాగ ఫలితంగా పరాయి దేశస్తుల పాలన నుంచి విముక్తులమై ప్రజాస్వామ్య దేశాన్ని ఏర్పరచుకున్నామన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలతో కొనసాగే విధానం మహోన్నతమైనదని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మన రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. అనేక మతాలు, జాతులు, భాషలు, కులాలు ఉన్నా, భిన్నత్వంలో ఏకత్వంతో విరాజిల్లుతున్న గొప్ప దేశం మనదన్నారు. ప్రజాస్వామ్యంలో మాత్రమే భావ స్వేచ్ఛకు అవకాశం వుంటుందని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటంగ్ ప్రక్రియ పూనాది అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థికులు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకున్న సీనియర్ సిటిజెన్లు బండి లక్ష్మణస్వామి, అంజనీదేవి వేదపల్లి జ్ఞానేశ్వరి, ముదిగొండ శాస్త్రి, ఎండి ఫాతిమా, శాంతి తదితరులను కలెక్టర్ పి. రాజాబాబు సత్కరించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు, చిత్రలేఖనం రంగోలీ పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ స్వహస్తాల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం.వాణి, తహసిల్దార్ శ్రీ విద్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి మెండు సురేష్, డిటి శ్యాంబాబు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎర్నెస్ట్, పలు కళాశాలల



విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**తొలిసారి ఓటు హక్కు పొందిన కొందరి అభిప్రాయాలు**



**బొల్లారపు షారోన్ లిల్లీ, పెడన :** తాను మచిలీపట్నం నోబుల్ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ లిటరేచర్ చదువుతున్నానని, పెడన నుంచి రోజు కళాశాలకు వస్తుంటానని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని తెలుసుకున్నానని మంచి పాలకులను ఎన్నుకుంటే ప్రజల భవిష్యత్తు బాగుంటుందని అర్థమైందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నేతను ఎన్నుకుంటానని షారోన్ లిల్లీ తన అభిప్రాయాన్ని తెలిపారు.



**పాము స్రవంతి, కంచడం :** కలెక్టర్ చేసిన ప్రసంగం తనను ఎంతో ప్రేరేపించిందని, ప్రజాస్వామ్యంలో పౌరునికి లభించిన గొప్ప ఆయుధం ఓటు హక్కుని దానిని సరిగ్గా సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు దేశంలో సృష్టించవచ్చని అర్థమైందన్నారు. ఓటరుగా తొలిసారి తనకు అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో నిజాయితీపరుడు ప్రజలకు సేవ చేసే నికార్సైన నాయకుడికి పట్టం కడతానని స్రవంతి పేర్కొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి కల్పనాశాఖ జాబ్ మేళాకు విశేష స్పందన



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్టు ఉపాధి కల్పనశాఖ అధికారి విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావులు తెలిపారు. గుడివాడలోని వి.కె.అర్. వి.ఎన్.బి, ఎ.జి.కె ఇంజనీరింగ్ కళాశాల నందు మెగా జాబ్ మేళాను గురువారం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఎ ఫ్రానిక్స్, చందు సాఫ్ట్ టెక్నాలజీస్, హెటిరో లాబ్స్, ముత్తూట్ ఫైనాన్స్, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, సుధీర్ టింబర్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ ప్రిన్స్, వి.ఎన్.ఆర్ జూవెలర్స్, మోహన్ స్పిన్ టెక్స్ లిమిటెడ్, నవత ట్రాన్స్పోర్ట్, మెడ్ ప్లస్ ఫార్మసీ, వరుణ్ మోటార్స్, సంతోష్ ఆటోమోటర్స్, రిలయన్స్ జియో వంటి 14 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. మొత్తంగా 423 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 109 ఎంపికయ్యారని, 128 మంది తదుపరి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. హెచ్. వి. ప్రసాదరావు, విక్టర్ బాబు, ఉపాధి కల్పన శాఖ అధికారి, శ్రీ శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, శ్రీ వి.వెంకటేశ్వర కోదండ రామయ్య, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, బి.కళ్యాణ్ కుమార్, కళాశాల డైరెక్టర్, నవీన్ కుమార్, కళాశాల టి.పి.వో, శ్రీ జయరాజు, సంస్థ సిబ్బంది, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## మద్యం సేవించి ఆటో నడిపితే చర్యలు తప్పవు

**మొవ్వ మేజర్ న్యూస్:** మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాల నడిపితే చర్యలు తప్పవని పామర్రు సీఐ వి. సుభాకర్ హెచ్చరించారు. 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం కూచిపూడి పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటోకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా ఫోర్స్ లో ఉంచుకోవాలని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని, మద్యం సేవించి నిర్లక్ష్యంగా అతివేగంగా ఆటోను నడప రాదని, ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల స్నేహభావంతో మెలగాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. ప్రయాణికుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా కూచిపూడి పోలీస్ స్టేషన్ లో స్టేషన్లో విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతి చెందిన మేడూరి జస్వంత్ రావు కుటుంబానికి ఎస్సై సందీప్ తో పాటు తోటి సిబ్బంది నుంచి సేకరించిన 35 వేల రూపాయలు నగదును సీఐ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి సందీప్ ఏఎస్ఐ విక్రమ్, హెడ్ కానిస్టేబుల్ రాంబాబు పలువురు సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు



## మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం



**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** అభివృద్ధి సంక్షేమం అని మాటల చెప్పడం కాదు చేతల్లో చేసి చూపిన ప్రభుత్వమని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. గొట్టు ముక్కల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది శాసనసభ్యులు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల



సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యపాలనను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ కె దక్కుతుందన్నారు సంక్షేమ పాలనతో యావత్తు దేశం రాష్ట్రం వైపు చూస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ పరిపాలన తీరును సంక్షేమ పాలనను దేశంలోనే ఇతర రాష్ట్రాల్లో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలను అమలు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

# ఆఫ్‌లైన్లో ధాన్యం కొనుగోలు చేపట్టండి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా ఆర్థికంగానూ నష్టపోతున్నారనీ, రైతుల ఇబ్బందులు తీర్చాలని చల్లపల్లి మండల పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను కోరారు. చల్లపల్లి మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగింది. వ్యవసాయశాఖ సమీక్ష సమయంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావులు ధాన్యం కొనుగోలులో ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కొంతకాలం ఆఫ్లైన్లో కొనుగోలు చేసి ఆ తర్వాత ఆఫ్లైన్ నిలిపివేసి ఆన్లైన్ విధానంలో కొనుగోలు చేస్తున్నారనీ, దీనికి తోడు దూరాన ఉన్న మిల్లులకు ధాన్యం కేటాయింపు జరగటంతో రైతులు అదనపు మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ ధర కంటే అదనపు మొత్తానికి విక్రయించుకునే రైతులు నేడు ప్రభుత్వ మద్దతు ధర సైతం పొందలేని స్థితిలో విక్రయించుకుంటున్నారని వాపోయారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరగా, ఆఫ్లైన్ విధానం అమలుచేయాలని ఉన్నతాధికారులను కోరామని ఏవో జి. సాయిసింధు తెలిపారు. డ్రైనేజీ శాఖ సమీక్షలో మురుగుకాల్వల్లో గుర్రపుడెక్క తొలగింపు, ఇతర అంశాలపై చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావులు సమస్యలు లేవనెత్తారు. ఆర్ డబ్ల్యుఎస్ శాఖ సమీక్ష సమయంలో జలజీవని మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి, గ్రామంలో తాగునీటి సరఫరా విషయాలపై అధికారులు, ప్రజాప్రతినిధుల నడుమ చర్చ జరిగింది. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటం, మురుగుకాల్వలు బాగుచేయటం తదితర అంశాలపై ఎంపీపీ కోట విజయ రాధిక అధికారులకు పలు సూచనలు చేశారు. స్థాయీ సంఘాల ఏర్పాటు, మండల పరిషత్ నిధుల కేటాయింపుపై ఎంపీడీవో సిహెచ్.చినరాట్నాలు సూచనలు, సలహాలు అందించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్పర్సన్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# గుడివాడ 28వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**గుడివాడ, మేజర్ న్యూస్:** టీడీపీ గుడివాడ ఇన్చార్జి వెనిగండ్ల రాము నేతృత్వంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు గుడివాడ 28వ వార్డులో నిర్వహించారు. వెనిగండ్ల రాము, నాయకులకు టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు, ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ప్రధాన కార్యదర్శి పోలాసి ఉమా, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టీడీపీ నాయకులు గొర్జి సత్యనారాయణ,మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్కారరావు,28వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పులవర్తి డేవిడ్,కార్యదర్శి కొడాలి రాజా,నాయకులు రెడ్డి అప్పారావు,మాజీ కౌన్సిలర్ కాటి విశాలి, కర్రా జయశ్రీ,ప్రియనాదుడు, జనసేన నాయకులు సందు పవన్,వేమూరు త్రినాథ్,బుడమ వీర్రాజు, నాగిశెట్టి మణికంఠ ,కొరడా పండు, నాగిశెట్టి లోకేష్,గుడివాడ టీడీపీ , జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## తరలిస్తున్న 61 లక్షల నగదును స్వాధీనం చేసుకున్న గుడివాడ రూరల్ పోలీసులు

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం ముదినేపల్లి రోడ్డులో చౌటుపల్లి వద్ద పోలీసుల తనిఖీల్లో సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 61 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ శ్రీకాంత్ తెలిపారు. కృష్ణాజిల్లా బోర్డర్ వద్ద చెక్పోస్ట్ తనిఖీల్లో భాగంగా, వేములపల్లి సత్యనారాయణ అనే వ్యక్తి కారులో రూ. 61 లక్షల నగదును తరలిస్తుండగా గుర్తించినట్టు చెప్పారు. సత్యనారాయణ వద్దా సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశామన్నారు. ధ్రువ పత్రాలు లేకుండా నగదు లావాదేవీలు చేస్తూ ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీకాంత్ ప్రజలకు సూచించారు. ఈ విషయాన్ని గురువారం సాయంత్రం మీడియా సమక్షంలో వెల్లడించారు. ఈ సమీక్షలో గ్రామీణ, 1టౌన్ సీఐలు ఏసుబాబు, ఇంద్ర శ్రీనివాస్, తాలూకా ఎస్ఐ లక్ష్మీనరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థ ద్వారా సుపరిపాలన



**మొవ్వ మేజర్ న్యూస్:** ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బట్ల పెనుమర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు త్వరితగతిని అందించటమే సచివాలయాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రజలు వ్యయ ప్రయాసలతో మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి వాలంటీర్ల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వాలంటీర్లు ప్రజల ముంగిటికే అందిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలలో 98% పూర్తి చేసిన ఘనత దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విద్యారంగంలో చేస్తున్న విప్లవాత్మక మార్పులను పక్క రాష్ట్రాల సైతం అభినందిస్తున్నాయన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం చేపట్టటం తధ్యమన్నారు. బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు మీరందరూ ఆశీర్వదించాలని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే. ఇందిరా గ్రామ సర్పంచ్ ఎం. ఉందిరా, పార్టీ నేతలు తలసాని వెంకటరత్నం రాఘవరావు కొనమంచిలి నాంచారయ్య, అంగడాల నగేష్, ఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** బూతు కన్వీనర్లు క్లస్టర్ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసుస్ తెలియజేశారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం పై బూత్ కన్వీనర్స్ కు క్లస్టర్ అధికారులకు అవగాహన పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ టీడీపీ బూత్ కన్వీనర్స బూతు అధికారులు తో మాట్లాడుతూ బాబు షూరిటీభవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం తో పాటు చంద్రన్న ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోను కూడా ప్రజల్లో కి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు క్లస్టర్ ఇన్చార్జిలు గుత్తారత్నం తాడపనేని లక్ష్మణరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు, గుర్రం రామకృష్ణ నంబూరు నాగేశ్వ రరావు, మోరకొండ ఏడుకొండలు, గోగినేని అమర్నాథ్, ఎర్రమస బుచ్చిబాబు, అల్లడి కోటేశ్వరరావు, గుత్తా ఓంకార్, రొంపిచర్ల శ్యాము, బర్రె వాసు, బర్రె శంకర్రావు, గూడవల్లి గణేష్ షేక్ జానీ బాజీ పఠాన్ బాజీ ఖాన్ చాప మోహన్ వనపర్తి వెంకటేశ్వరరావు నాగవరపు స్వామి తోట మల్లి కేబుల్ ప్రసాదు నంబూరు దుర్గారావు గుత్తా రమేష్ బుడ్డిసూర్యప్రకాష్ మొక్కపాటి నరసింహారావు కుక్కల స్వామి మాదాసు సురేష్ శేషు%శీ% కనకరత్నం ఏసోబు షేక్ రఫీ మస్తాన్ తదితర దేశం నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు..

## టీడీపీ బూత్ ఇన్చార్జిలకు శిక్షణా కార్యక్రమం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు శిక్షణా కార్యక్రమం గురువారం చల్లపల్లిలో జరిగింది. శిక్షణా కార్యక్రమానికి పరిశీలకులుగా తోకల క్రాంతి, అట్లూరి అనుపమ, ఉప్పలపాటి ప్రవీణ్, చుట్టూరి వెంకటేశ్వరరావు పాల్గొని ఇన్చార్జిలకు శిక్షణ ఇచ్చారు. ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం పటిష్టంగా పూర్తిచేయాలని సూచించారు. బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకువెళ్లాలనీ, ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర సంక్షేమం కోసం టీడీపీ...జనసేన కలయికను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రభుత్వ అస్తవ్యస్థ పరిపాలనను, అభివృద్ధిలేమిని ప్రజలకు వివరించాలన్నారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పార్టీనేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్, షేక్ నబీఘోరి, మాలెంపాటి శ్రీనివాసరావు, ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అందించే విషయంలో పారదర్శకత పాటించాలి



**గుడివాడ, మేజర్ న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికలు, ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వాలంటీర్లు, గృహ సారథులతో 5వ వార్డు సచివాలయం పరధిలో వైసీపీ నాయకులు గురువారం సమీక్ష నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శీను, పార్టీ రాష్ట్ర సభ్యులు శశి భూషణ్, 5వ పార్టీ కన్వీనర్ వెంపల అప్పారావు వాలంటీర్లకు, గృహ సారథులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, జోగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.